## సైబర్ నేరాలపై జాగ్రత్త

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, ఆగస్టు 10: సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. వారం రోజుల్లో జిల్లాలో జరిగిన సైబర్ నేరాల వివరాలను వెల్లడించారు. పింక్ వాట్సాప్ పేరుతో మెస్సేజ్‌లు రాగానే ఆశపడి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మీ ప్రమేయం లేకుండా ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పవద్దన్నారు. సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియాలో పూర్తి వ్యక్తిగత సమాచారం అందుబాటులో ఉంచకూడదని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేస్తే పోగొట్టుకున్న నగదు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

## పవర్‌లూం కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతున్న నాయకులు

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 10: ఉపాధి కరువై ఆత్మహత్యలు చేసుకుంటున్న నేతన్నలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని టీఆర్‌పీఎస్ఐవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం రామకృష్ణ ప్రభు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి లేక ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 160మంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నా.. ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. నేషనల్ హ్యాండ్‌లూమ్ డేను కేవలం వారి రాజకీయ లబ్ధి కోసమే నిర్వహించాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లతో కార్మికులకు ఉపాధి కల్పిస్తే, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం సదరు సంక్షేమ పథకాన్ని తీసేసేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. చిన్న పరిశ్రమలు, మరమగ్గాలకు విద్యుత్ సబ్సిడీని తొలగించాలన్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికుల కుటుంబాలకు బీమాతోపాటు ₹10లక్షల ఆర్థిక సాయం అందించాలన్నారు. సిరిసిల్లలో మరమగ్గాల పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. కార్మికుల ఆత్మహత్యలు పునరావృతమైతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో గువ్వ తిరుపతి, అజయ్‌కుమార్, తంగళ్లపల్లి వేణుకుమార్, అనిల్‌కుమార్ యాదవ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయికి అడ్డుకట్ట వేద్దాం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10: గంజాయి మహమ్మారికి అడ్డుకట్ట వేసే బాధ్యతను అందరం తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్ పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఐ రమాకాంత్ చేతులమీదుగా డ్రగ్స్ నిర్మూలన అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలపై ర్యాలీలు, సదస్సులు, సంతకాల సేకరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇక్కడ సంఘం నాయకులు ప్రవీణ్, అభిషేక్, సాయి, అనిల్, రాకేశ్, శివ, చందు, ప్రశాంత్, తరుణ్. తదితరులు ఉన్నారు.

# కోడెలకు వసతులు కల్పిస్తాం

- అధునాతన పద్ధతుల్లో షెడ్లు నిర్మిస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు కలెక్టర్‌తో కలిసి శంకుస్థాపన

వేములవాడ టౌన్: గోశాలలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్

వేములవాడ టౌన్, ఆగస్టు 10: రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాలలో కోడెలకు సకల వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న ఆలయానికి సంబంధించి తిప్పాపురంలో గల గోశాలలో ఆలయ నిధులు ₹61లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి శనివారం భూమిపూజ చేశారు. అనంతరం గోశాల ఆవరణలో ₹66లక్షలతో నిర్మించిన మూడు షెడ్లను ప్రారంభించారు. తర్వాత జాతర గ్రౌండ్ వద్ద ఉన్న గోశాలలో ₹50లక్షల అంచనాలతో రెండు షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం గుడిచెరువు స్థలంలో వన మహోత్సవంలో భాగంగా కదంబ మొక్కలను ఈవో వినోద్‌రెడ్డితో కలిసి నాటారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కు చెల్లించడం అత్యంత ప్రీతి పాత్రమైందన్నారు. గోవుల కోసం అధునాతన పద్ధతుల్లో మరిన్ని నూతన షెడ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. భక్తులు అందించిన కోడెలను పేద రైతులకు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే కోడెలకు అధునాతన వైద్యం అందిస్తూ, నాణ్యమైన దాణా, పచ్చిగడ్డి అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ₹50 కోట్లు కేటాయించినట్టు గుర్తు చేశారు. ఇక్కడ ఆలయ ఈఈ రాజేశ్, డీఈ మధు రఘునందన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, వేములవాడ అర్బన్ తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఆర్ఐ సతీశ్ ఉన్నారు.

### నాణ్యమైన భోజనం అందించాలి

వేములవాడ రూరల్, ఆగస్టు 10: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి రోడ్డులో గల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, విద్యాలయంలో స్వచ్ఛత, పరిశుభ్రత పాటించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అనంతరం భోజనాల కోసం వినియోగించే కూరగాయలు, సామగ్రి, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆయన వెంట డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

### మిద్దె రాములు విగ్రహ ఏర్పాటుకు కృషి

మిద్దె రాములు విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మిద్దె రాములు జయంతి సందర్భంగా శనివారం మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిద్దె రాములు విగ్రహ ఏర్పాటుతోపాటు ఏటా మిద్దె రాములు వర్ధంతి సందర్భంగా ప్రభుత్వపరంగా అవార్డులు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఇక్కడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, కౌన్సిలర్ శంకర్ ఉన్నారు.

### నక్కవాగును పరిశీలించిన విప్

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటలో నక్కవాగుపై బ్రిడ్జి నిర్మాణం వల్ల తాత్కాలిక రోడ్డు లేక ఓ వృద్ధురాలు మృతిచెందిన ఘటనపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించారు. శనివారం ఆయన హన్మాజీపేట నక్కవాగును పరిశీలించారు. తాత్కాలికంగా వేసిన మట్టిరోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకపోవడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఇబ్బందిపడుతున్న విషయాన్ని గుర్తించారు. వెంటనే కాంట్రాక్టర్‌కు ఫోన్‌లో మాట్లాడారు. బ్రిడ్జి నిర్మాణ పనుల పక్కన పైప్‌లైన్ల సాయంతో మట్టిరోడ్డు వేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ ఉన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చందుర్తి, ఆగస్టు 10: మండల కేంద్రంలో ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ₹25లక్షలతో చేపట్టే సీసీరోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. హై లెవల్ వంతెనలను త్వరలోనే నిర్మిస్తామని చెప్పారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్‌కుమార్, మాజీ జడ్పీటీసీలు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చింటపంటి రామస్వామి, నాయకులు బాణాల రవీందర్‌రెడ్డి, ప్రభాకర్, భీమరాజు కనకరాజు ఉన్నారు.

## టీ స్టాళ్ల తనిఖీ

ముస్తాబాద్, ఆగస్టు 10: మండల కేంద్రంలోని శివారు ప్రాంతాల్లో వెలసిన టీస్టాళ్లలో ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేశారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో తనిఖీలు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశంలో సిగరెట్ తాగుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మైనర్లు, విద్యార్థులు టీస్టాళ్లలో సిగరెట్ తాగుతూ వ్యసనాలకు బానిసలు అవుతున్నారనే కోణంలో తనిఖీలు చేస్తున్నామన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించవద్దని కోరారు.

## రుద్రవరానికి సబ్ స్టేషన్ మంజూరు

వేములవాడ రూరల్, ఆగస్టు 10: రుద్రవరం గ్రామానికి కొత్తగా విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్టు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పిల్లి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రుద్రవరానికి సబ్‌స్టేషన్ ఉన్నా.. మిడ్‌మానేరులో ముంపునకు గురికాగా అప్పటి నుంచి సబ్ స్టేషన్ మంజూరు కోసం ప్రయత్నిస్తే ఇప్పుడు మంజూరైందని చెప్పారు.

## లే బిడ్డా.. అనిరుధ్

- నేను మీ నాన్నను వచ్చిన
- తండ్రి కన్నీరుమున్నీరు
- సౌదీ నుంచి వచ్చి అంత్యక్రియలు

ఖననం చేస్తుండగా రోదిస్తున్న బాలుడి తండ్రి కృష్ణారెడ్డి

'అనిరుధ్. లే బిడ్డా. నేను మీ నాన్నను వచ్చిన. ఒక్కగానొక్క కొడుకని అల్లారుముద్దుగా పెంచుకుంటే ఎంతపనాయె కొడుకా'.. అంటూ అనిరుధ్ తండ్రి కృష్ణారెడ్డి కన్నీటి పర్యంతమయ్యాడు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో చదువుకుంటున్న అనిరుధ్ శుక్రవారం అస్వస్థతతో మృతిచెందగా, మృతదేహాన్ని అమ్మమ్మ ఇల్లయిన బొప్పాపూర్‌కు తీసుకువచ్చారు. ఉపాధి కోసం సౌదీకి వెళ్లిన తండ్రి కృష్ణారెడ్డికి కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో శుక్రవారం రాత్రి బొప్పాపూర్‌కు చేరుకున్నాడు. ఫ్రీజర్‌లో కొడుకు మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయాడు. ఒక్కగానొక్క కొడుకువని, బాగా చదివించాలని దేశంకాని దేశం పోయి కష్టపడుతుంటే నన్నే విడిచివెళ్లిపోయావా..? అంటూ తండ్రి, ఇటు తల్లి గుండెలవిసేలా రోదించడం కలిచివేసింది.

- ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10

## హడలెత్తిస్తున్న వీధి కుక్కలు

కోనరావుపేటలో రోడ్డుపై గుంపులుగా ఉన్న వీధి కుక్కలు

కోనరావుపేట మండలంలోని వీధి కుక్కల బెడద రోజురోజుకు భయాందోళనకు గురిచేస్తున్నది. కొద్ది రోజుల నుంచి వీధికుక్కలు గుంపులుగుంపులుగా కనిపిస్తూ హడలెత్తిస్తున్నాయి. రోడ్లపై వెళ్లే ద్విచక్రవాహనాలు, సైకిళ్లు, పాదచారులను వెంబడిస్తున్నాయి. ప్రధాన కూడళ్లలో నడి రోడ్డుపై ఉండడంతో చిన్నపిల్లలు, విద్యార్థులు స్కూల్‌కు వెళ్లేందుకు జంకుతున్నారు. ఇప్పటికే మండలంలో పలువురు పిచ్చికుక్కల దాడిలో గాయపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

- కోనరావుపేట, ఆగస్టు 10

## ప్రయాణ ప్రాంగణంలో పశువుల తిష్ఠ



సిరిసిల్ల కొత్త బస్టాండ్‌లో పశువులు

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ప్రయాణ ప్రాంగణంలో పశువులు నిత్యం తిష్ఠ వేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. కాగా, ప్రయాణికులు తప్పనిసరి పరిస్థితుల్లో బస్సుల కోసం బస్టాండ్‌లో ఉండాల్సి వస్తున్నది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండ్‌లో పశువులు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- కలెక్టరేట్, ఆగస్టు 10

## ప్రమాదకరం.. ప్రకృతి వన ప్రయాణం

ఎల్లారెడ్డిపేట పల్లె ప్రకృతి వనం దారి ప్రారంభంలో ప్రమాదకరంగా ధ్వంసమైన పైప్

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గిద్ద చెరువును అనుకొని ఉన్న పల్లె ప్రకృతి వనానికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళలో ఉద్యోగులు, మహిళలు చిన్నారులతో కలిసి ఆహ్లాదంగా గడిపేందుకు వస్తుంటారు. అలాగే చాలా మంది రైతులు గిద్ద చెరువు కట్టపై నుంచి పొలాల్లోకి వెళ్తుంటారు. అయితే రోడ్డు ప్రారంభంలో మురుగు కాలువపై వేసిన బేస్‌మెంట్ పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బేస్‌మెంట్‌ను బాగు చేయాలని కోరుతున్నారు.

- ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

RENT / LEASE

★అల్లూనూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE

★అల్లూనూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219

TO-LET

★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## అర్హులందరికీ సహాయ ఉపకరణాలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 10: దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశామని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పేర్కొన్నారు. జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సినారె కళామందిరంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీలో భాగంగా లబ్ధిదారులు ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జిందం కళ మాట్లాడుతూ, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా దివ్యాంగులకు పింఛన్ డబ్బులు పెంచి ఇవ్వాలన్నారు. ఇక్కడ జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్, తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 10: మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎడ్ల సందీప్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు అఫ్సరున్నీసా, ఎన్గందుల అనసూయ, పందిళ్ల పరశురాములు, దేవేందర్, శివ, బాలయ్య, బ్రహ్మచారి, నర్సింహులు, పవన్, అజ్జా ఉన్నారు.

వీర్నపల్లి, ఆగస్టు10: భూక్యాతండాలో బాదావత్ బన్నుకు ₹27వేలు, నునవత్ మంజులకు ₹58,500, బాదావత్ కమలకు ₹5వేలు, బాదావత్ శివరామ్‌కు ₹7వేలు, భూక్యా మోహన్‌కు ₹27వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గుగులోత్ శ్రీరాంనాయక్ పంపిణీ చేశారు.

కోనరావుపేట, ఆగస్టు 10: బావుసాయిపేటలో షేక్ షాదుల్‌కు ₹14వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాషా అందించారు. ఇక్కడ జిల్లా కార్యదర్శి నందుగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నేతలు ఉన్నారు.

## కార్యవర్గం ఎన్నిక

కలెక్టరేట్, ఆగస్టు 10: జిల్లా దివ్యాంగుల సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాదాసు రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా మంగళారపు రాజేందర్ ఎన్నికయ్యారు. ఇక్కడ జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం, దివ్యాంగ నాయకులు గోగికార్ రాము, నరేశ్, వినయ్, రవి, మోహన్, సాయి, పరశురాములు ఉన్నారు.

## వంగూరి దిలీప్‌కు సన్మానం

ముస్తాబాద్, ఆగస్టు 10: కేటీఆర్ సేన మండలాధ్యక్షుడిగా గూడూరు గ్రామానికి చెందిన వంగూరి దిలీప్ ఎంపిక కావడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు దిలీప్‌ను సన్మానించారు. ఇక్కడ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పుల్లూరి సంతోష్, నాయకులు అశోక్, వెంకటేశ్, శిరీష్, మనీష్, వసంత్, వెంకటేశ్, గణేశ్, మహేశ్, టిల్లు ఉన్నారు.

## త్రివర్ణ జెండా ఇంటింటా ఎగురవేయాలి

ముస్తాబాద్, ఆగస్టు 10: పంద్రాగస్టు వేడుకల్లో ఇంటింటా త్రివర్ణ జెండా ఎగురవేయాలని బీజేపీ నాయకులు కోరారు. బీజేపీ మండలాధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పంద్రాగస్టున హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరారు. ఇక్కడ పార్టీ శ్రేణులు, తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో రద్దీ

వేములవాడ టౌన్, ఆగస్టు 10: శ్రావణ మాసం.. వరుసగా రెండు రోజులపాటు సెలవులు రావడంతో వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శనివారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు తలనీలాలు సమర్పించి.. బెల్లాన్ని పంచిపెట్టి.. రాజన్నకు కోడెమొక్కు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో క్యూలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నను దాదాపు 10వేలకుపైగా భక్తులు దర్శించుకోగా, స్వామివారికి ₹14లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు వెల్లడించారు.

## రత్నయ్య సేవలు చిరస్మరణీయం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 10: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఈదులకంటి రత్నయ్య పార్టీకి అందించిన సేవలు చిరస్మరణీయమని పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి కొనియాడారు. రత్నయ్య శనివారం మృతిచెందగా, పలువురు నాయకులు స్థానిక సంజీవయ్యనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి రత్నయ్య మృతదేహం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఉద్యమ కాలంతోపాటు బీఆర్ఎస్ పార్టీకి రత్నయ్య అందించిన సేవలను స్మరించుకున్నారు. ఇక్కడ మామిడాల రమణ, కొండ శంకర్, అన్నారం రవి, పెరుమాండ్ల ప్రవీణ్, సిరిగిరి అనిల్, శ్రీనివాసరావు, పండుగ రవి, తదితరులు ఉన్నారు.

రత్నయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి

## మధ్య మానేరు కుడి కాలువకు నీటిని విడుదల చేయాలి

- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, ఆగస్టు 10: మధ్య మానేరు కుడి కాలువ (డీ3) ద్వారా నీటిని విడుదల చేయాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు శనివారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గతేడాది వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటిపోవడంతో కాలువ పై ఆధారపడి ఉన్న వల్లంపట్ల, వంతడుపుల, గాలిపెల్లి, నర్సక్కపేట, రంగంపేట, తాళ్లపల్లి గ్రామాలతోపాటు బెజ్జంకి మండలం, గన్నేరువరం మండలంలోని పలు గ్రామాలకు సాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సమృద్ధిగా వర్షాలు పడకపోవడంతో రైతులు వరినాట్లు పూర్తి స్థాయిలో వేయలేకపోయారన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని మధ్య మానేరు ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయించాలన్నారు. లేదంటే రైతులకు మద్దతుగా ఆందోళనలు చేయడానికైనా సిద్ధమని తెలిపారు.

## ధర్మారంను మండలంగా ప్రకటించాలి

కోనరావుపేట, ఆగస్టు 10: ధర్మారం గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని మాజీ సర్పంచ్ గున్నాల అరుణ, లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. వేములవాడ నియోజకవర్గంలోనే కోనరావుపేట అతి పెద్ద మండలంగా ఉందన్నారు. 28 గ్రామ పంచాయతీలు ఉండగా, 45వేలకు పైగా జనాభా ఉందన్నారు. మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు ధర్మారం గ్రామానికి ఉన్నాయని తెలిపారు. పార్టీలకు అతీతంగా ధర్మారంను మండలం చేయాలని గతంలో కూడా కొట్లాడిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం వెంటనే మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

కోనరావుపేట, ఆగస్టు 10: అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ శేఖర్‌రెడ్డి హెచ్చరించారు. కనగర్తి గ్రామానికి చెందిన పుట్ట చంద్రశేఖర్ ఇటీవల మూలవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడనే సమాచారం మేరకు పట్టుకునేందుకు వెళ్లగా, పోలీసుల విధులకు ఆటంకం కలిగించి పారిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు అతడి పట్టుకుని సిరిసిల్ల మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా 14రోజుల రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అలాగే వట్టిమల్లకు చెందిన బాణాల రమేశ్ అనుమతులు లేకుండా ఇసుక తరలించడంతో అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## రైతు, కార్మిక వ్యతిరేకి బీజేపీ

వేములవాడ, ఆగస్టు 10: రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నదని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి కడారి రాములు మండిపడ్డారు. పట్టణంలోని తెలంగాణచౌక్ వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ కేంద్రం ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ఆ విధానాలను స్వస్తి పలుకాన్నారు. ఇక్కడ క్రాంతి, దేవయ్య, దేవన్న, పోశయ్య, నర్సింహులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 10: తంగళపల్లిలోని హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మార్కండేయ ఆలయంలో ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు వంద మందికి పైగా గ్రామస్తులకు షుగర్, కొలెస్ట్రాల్‌తోపాటు దీర్ఘకాలిక వ్యాధులపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఇక్కడ హ్యూమన్ రైట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ హమీద్, కాంగ్రెస్ మండలాధ్